సొనాలలో నీటి సమస్య పరిష్కరించాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, మార్చి 13 : ఆదిలాబాద్ జిల్లా సొనాలలో రెండు వారాలుగా నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారించాలని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గురువారం తహసీల్దార్ మల్లేశ్‌కు వినతి పత్రం అందజేశారు. చింతల్‌బోరి ప్రాజెక్టు నీరు సొనాల వాగులో గ్రామం వరకు వచ్చే వరకు చూడాలని, త్రీఫేస్ విద్యుత్ సరఫరా నాలుగైదు రోజుల వరకు నిలిపివేస్తే వాగులో నీటి చలనంతో బోరుబావులు పని చేసే వీలుంద న్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు, గ్రామస్తులు మురళీధర్, వసంత్‌రావ్, నడిపి గంగారం, భీంరావ్ పాటిల్, శివయ్య, అమృత్‌రావ్ పాటిల్, శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని కల్పించాలి

బోథ్, మార్చి 13 : జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికీ వంద రోజుల పని కల్పించాలని బోథ్ ఎంపీడీవో రమేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల పరిషత్ కార్యాలయంలో టీఏ, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పనులు వేగవంతం చేయాలన్నారు. తప్పులు దొర్లకుండా హాజరునమోదు చేయాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం పూటనే పనులకు వెళ్లి 10 గంటల లోపు పనులు ముగించేలా చూడాలన్నారు. సమావేశంలో ఏపీవో జగ్దేరావ్, ఆయా క్లస్టర్ల టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

వంట పాత్రలు అందజేత

గుడిహత్నూర్, మార్చి 13 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లోని ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం వంట చేయడానికి పాత్రలను ఎంఈవో ఆర్ ఉదయరావ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎంఐసీ కో ఆర్డినేటర్ కేశవ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుల చెల్లింపుపై వడ్డీ తగ్గింపు లేదు

నిర్మల్ అర్బన్, మార్చి 13 : నిర్మల్‌లోని 42 వార్డుల పరిధిలో పన్ను చెల్లింపుపై వడ్డీ తగ్గింపు లేదని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఈ నెల 31వ తేదీలోగా గృహ వ్యాపార పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నులు చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

చుచుంద్‌లో పశువైద్య శిబిరం

భైంసాటౌన్, మార్చి 13 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని చుచుంద్ గ్రామంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తగా మందులు, టీకాలు వేశారు. పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్ అన్నారు. 981 మూగజీవాలకు చికిత్స అందించినట్లు పశువైద్యాధికారి విఠల్ తెలిపారు.

అటవీ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలి

ఖానాపూర్ టౌన్, మార్చి 13: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రంగాపేట్ కొత్తగూడెం గ్రామంలో నివసిస్తున్న గోనె స్వామి కుటుంబానికి చెందిన గెడిసెను తొలగించిన అటవీ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం ఖానాపూర్ అటవీ డివిజన్ కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, డివిజన్ కార్యదర్శి రాజు, ఎస్ రాజేశ్, నాయకులు లింగన్న, ప్రసాద్, స్వామి, శేఖర్, గంగన్న ఉన్నారు.

15 నుంచి ఒంటిపూట బడులు

నిర్మల్ అర్బన్, మార్చి 13: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని పాఠశాలల యాజమాన్యాలకు ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు డీఈవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ నుంచి విద్యాసంవత్సరం ముగిసే వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.

మానవ అక్రమ రవాణా నేరం

దస్తురాబాద్, మార్చి 13 : మానవ అక్రమ రవాణా నేరమని ఎస్ఐ శంకర్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం వీవోఏలు, సీబీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు, అరికట్టేందుకు ఉన్న చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, ఏఈవో తిరుపతి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

WANTED LECTURERS 2024 -2025

Qualifications: M.A/M.Sc. and M.Ed. with 5 years of teaching experience. Candidates must have a minimum of 55% Marks and good communication Skills
Subject Required: English, Mathematics, Physics, Social Studies, Telugu & Science.
Requirements: Interest Candidates are requested to send their attested Xerox copies and two Passport size photos within two days to the College.

**PANCHSHEEL EDUCATIONAL SOCIETY
PANCHSHEEL INSTITUTE OF EDUCATION NIRMAL**
Gajulpet, Street PO:Nirmal - 504106, Dist.Nirmal, T.S.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Branch: Bhainsa,** had agreed to accord Loan to **Kadam Shyam Rao S/o. Gnanoba,** Age 53 yrs, Occ: Business, R/o. 2-12, Mategaon (V), Bhainsa (M), Nirmal (Dist) by mortgage of the schedule referred property of Kadam Praveena W/o. Kadam Shyam Rao. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.1 in Sy No.4/A, Sy. No.10/A1 and in Sy No.13/అ admeasuring 4928.00 Sq.Fts is equal to 547.55 Sq.Yds is equals to 457.99 Sq.Mtrs Situated at Mategaon (V) Nearest H.No.2-12, Code No.1916030, under limits of Gram Panchayat Mategaon, Revenue Mandal and M.P.P. Bhainsa, Registration District Adilabad, Sub District Bhainsa District and Z.P.P. Nirmal (T.S.)
Boundary as: East: 20' Wide Road, **West:** P.R. Road, **North:** 20' Wide Road, **South:** Plot No.14.
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Branch: Bhainsa,** had agreed to accord Loan to **Lala Sharafi Vijay S/o. Lala Chotamlal,** Age 40 Yrs, Occ: Business, R/o. 2-2-25, Brahmangally, Bhainsa Town and Mandal, Nirmal (Dist) by mortgage of the schedule referred property of Lalasarapi Sunanda Bai W/o. Chotulal. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.155 in Sy. No.156 admeasuring 1200 Sq.Feet equal to 133.33 Sq.Yards equal to 111.47 Sq.Meters situated at Bhainsa, under the limits of Municipality Bhainsa, Revenue Mandal and Mpp Bhainsa, Nirmal District, Registration District and ZPP Adilabad, Sub District Bhainsa.
Boundary as: East: Plot No.146, **West:** 20'-0" Wide Road **North:** Plot No.156 **South:** Plot No.154.
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

కేసీఆర్ హరితవనంలో చెట్లు నరికివేత

- రెండో రోజు 200కు పైగా చెట్లు ధ్వంసం చేసిన గ్రామస్తులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎఫ్‌వో నాగిని భాను
- ఆలయానికి, రోడ్డుకు అనుమతులు ఇవ్వాలని గ్రామస్తులు డీఎఫ్‌వోకు వినతి

చెట్లను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో నాగిని భాను

రెండో రోజు కేసీఆర్ హరితవనంలో చెట్లను నరికిన గ్రామస్తులు

దస్తురాబాద్, మార్చి 13 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామ శివారులో ఉన్న కేసీఆర్ హరితవనంలోని చెట్లను గురువారం రెండో రోజు గ్రామస్తులు నరికి వేశారు. గ్రామ శివారులో అటవీ శాఖకు చెందిన 125 ఎకరాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా 2015లో అప్పటి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో లక్ష మొక్కలు నాటారు. దీంతో అటవీ శాఖ ఆ వనానికి కేసీఆర్ హరితవనంగా నామకరణం చేశారు. కేసీఆర్ హరితవనం ఎదురుగా గ్రామస్తులు నల్లపోచమ్మ ఆలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆలయ నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ భూమి పూజ చేశారు. కాగా గ్రామానికి ఇరువైపులా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేసింది. అటవీ శాఖ అనుమతుల పేరిట అడ్డు చెప్పడంతో లాభంలేదని గ్రామస్తులు రెండో రోజు గురువారం కేసీఆర్ హరిత వనంలో 200కుపైగా చెట్లను నరికివేశారు. రెండు రోజుల్లో దాదాపు 300 చెట్లకు పైగా నరికివేశారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే జిల్లా అధికారికి సమాచారం ఇచ్చారు. డీఎఫ్‌వో నాగిని భాను వెంటనే జిల్లాలోని పలు మండలాల అటవీ శాఖ అధికారులతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసీఆర్ హరితవనంలో నరికిన చెట్లను పరిశీలించారు. దేవునిగూడెం గ్రామ పెద్దలు, గ్రామస్తులతో ఆమె చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి పోరాడుతున్నామని, కేసీఆర్ హరితవనానికి సహకరించి మొక్కలను సంరక్షించామని తెలిపారు. కానీ రోడ్డు, ఆలయ నిర్మాణానికి అటవీ శాఖ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతోనే చెట్లను నరికివేశామని తెలిపారు. రోడ్డు లేక బస్సులు రాక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, రెండు గుంటల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డు, ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోతే ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఈ సమయంలో అటవీ శాఖ అధికారులకు, గ్రామస్తుల మధ్య వాగ్వాదం జరిగింది. డీఎఫ్‌వో మాట్లాడుతూ దేవాదాయ, పంచాయతీ రాజ్ శాఖ నుంచి అనుమతి కావాలని ఎలాంటి దరఖాస్తులు రాలేవని అన్నారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. కానీ హరితవనాన్ని ధ్వంసం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో గ్రామస్తులు అనుమతులు వచ్చే వరకు ధ్వంసం చేస్తామని డీఎఫ్‌వోకు చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక్కడ ఎఫ్‌డీవో భవాని శంకర్, తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, డీటీ యాదరావ్, ఆయా మండలాల ఎఫ్ఆర్‌వోలు, డీఆర్వోలు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పొరపాట్లను వారంలోగా సరి చేసుకోవాలి

డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న బృందం సభ్యులు

ఎదులాపురం, మార్చి 13 : డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో గుర్తించిన పొరపాట్లను వారంలోగా సరి చేసుకోవాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ నిర్వాహకులను హెచ్చరించారు. కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఆదేశాల మేరకు జిల్లా గర్భస్థపూర్వ, గర్భలింగా నిర్ధారణ నిషేధ చట్టం బలోపేతంగా అమలు చేయుటకు ప్రత్యేక తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఆదిలాబాద్‌లోని పలు డయాగ్నోస్టిక్ కేంద్రాలను బృందం సభ్యులు తనిఖీ చేశారు. వందన డయాగ్నోస్టిక్, ఎస్వీ డయాగ్నోస్టిక్ కేంద్రాల్లోని రికార్డుల నిర్వహణలో పొరపాట్లను గుర్తించారు. పొరపాట్లను వారంలోగా సరిచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ మాట్లాడుతూ డయాగ్నోస్టిక్ కేంద్రాలు లింగానిర్ధారణ చేస్తే చర్యలు తప్పవన్నారు. కేంద్రాలకు వచ్చే గర్భిణులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఎక్కడైన నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా స్కానింగ్‌తో పాటు ఇతర పరీక్షలకు సబంధించి ధర పట్టికను రోగులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. తనిఖీలో బృందం సభ్యులు రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (గైనకాలజిస్ట్) డాక్టర్ క్రాంతి, ఎంసీహెచ్ కార్యక్రమ అధికారి డాక్టర్ పీ సాధన, భీంపూర్ తహసీల్దార్ నలందప్రియ, కానిస్టేబుల్ వైష్ణవి, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, సభ్యులు ఉన్నారు.

మాదిగలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం

బోథ్, మార్చి 13 : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కుడాల స్వామి ధ్వజమెత్తారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ బస్టాండ్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఫలితాలను వెల్లడిస్తూ మాదిగలు, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కుడాల స్వామి

లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 13 : ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు చేపడుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి రాజేందర్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో గురువారం లెప్రసీ కేస్ డిటెక్షన్ కార్యక్రమంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని తెలిపారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిని గుర్తించడానికి ప్రతి ఒక్కరిని పరీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. లెప్రసీ కేసులు గుర్తించి చికిత్స అందించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో నిర్వహణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్, డిప్యూటీ పీఎంవో రాజేశ్వర్, ఫిజియోథెరపిస్ట్ కిషన్ రావ్, జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్

పెయిన్ కిల్లర్ మాత్రలు అతిగా వాడవద్దు

ఎదులాపురం: కేకు కోస్తున్న రిమ్స్ డైరెక్టర్, సూపరింటెండెంట్, సిబ్బంది

ఎదులాపురం, మార్చి 13 : వైద్యుల సూచనలు లేకుండా పెయిన్ కిల్లర్ మాత్రలు వాడకూడదని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. ఇష్టారీతిన మందులను వాడడం వల్ల కిడ్నీలపై ప్రభావం చూపి సమస్యలు వస్తాయన్నారు. గురువారం ఆదిలాబాద్ రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ హాజరై డాక్టర్లతో కలిసి కేకు కోశారు. అనంతరం డయాలసిస్ కేంద్రంలో ఉన్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, ఆర్ఎంవో చందు, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జి రాథోడ్ ప్రేమ్ దాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్, మార్చి 13: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని ఉట్నూర్‌లోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ విభాగంలో వైద్యులు నిర్వహించారు. దవాఖాన సూపరింటెండెంట్ ఉపేందర్ కేక్ కట్ చేసి రోగులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు మహేందర్, కపిల్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఫాతిమా, సుభాష్, అత్తార్, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, మార్చి13 : అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవాన్ని నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలో గురువారం నిర్వహించారు. కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ గోపాల్‌సింగ్ మాట్లాడుతూ నిర్మల్ దవాఖానలోని డయాలసిస్ కేంద్రంలో 2018 నుంచి ఇప్పటి వరకు 62,571 కేసులకు సేవలందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్‌కుమార్, ఆర్ఎంవో సమత, నర్సింగ్ సూపరింటెండెంట్ వనజ, విజయలక్ష్మి, కమలమ్మ, అరుణ, దయాకర్, సాయితేజ్, రాకేశ్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

ఎదులాపురం, మార్చి 13 : తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని సంఘ భవనంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు రామెల్లి లక్ష్మణ్, నాయకులు కన్నం మోహన్ బాబు, నూటెంకి సత్యనారాయణ, కిష్టన్న, రాజేందర్, మల్లయ్య, మోహన్, అశోక్, సాయి, కన్నం శివకుమార్, రాజశేఖర్, దేవేందర్, శంకర్, గణేశ్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 13: కవయిత్రి మొల్లమాంబను ఆదర్శంగా తీసుకోవాలని లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి అన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని లక్కారంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర నాయకుడు రఘు, ఆశన్న, రాజారాం, శేఖర్, రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, మార్చి 13: తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కుమ్మరి సంఘం, ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుమ్మరులను బీసీ ఏలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాధర్, నాయకులు పరమేశ్వర్, శంకర్, సాయన్న, రవికాంత్, చంద్రయ్య, స్వామి, మధు, నారాయణ, శ్యాంసుందర్, కృష్ణ సాగర్, మహేశ్ పాల్గొన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యే

భీంపూర్, మార్చి 13 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు స్వామి తండ్రి అనారోగ్యంతో హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ఆయనను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఉన్నారు.

ప్రజలతో మమేకమై సేవలందించాలి

బజార్‌హత్నూర్, మార్చి13: శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలతో మమేకమై సేవలందించాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. క్రైమ్‌రేట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లోని లాకప్‌రూం, రిసెప్షన్ సెంటర్, రైటర్ గదులను పరిశీలించి తగు సూచనలు చేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం దగ్గరగా ఉండడంతో ఎల్లవేళలో నిఘానేత్రం పని తీరును పటిష్టంగా ఉంచాలన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ జీవన్‌రెడ్డి, బోథ్ సీఐ వెంకటేశ్వరావు, ఎస్ఐ అప్పారావు, సిబ్బంది ఉన్నారు.

బోథ్ పోలీస్ స్టేషన్ తనిఖీ

బోథ్, మార్చి 13: బోథ్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. క్రైమ్‌రేట్ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న ఘన్‌పూర్ చెక్‌పోస్టు సందర్శించారు. వాహనాల తనిఖీ తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ వెంకటేశ్వర్‌రావ్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

ఆకుర్లలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

జైనథ్, మార్చి 13 : జైనథ్ మండలంలోని ఆకుర్ల గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి లంకా రాఘవులు అన్నారు. గురువారం ఆకుర్ల గ్రామాన్ని సందర్శించి తాగునీటి తీవ్రతను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్‌గంగ నుంచి పైపులైన్ వేసి తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, కిష్టన్న, నాయకులు గంగారాం, ఆకుర్ల గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

గుడిహత్నూర్, మార్చి 13 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లోని రైతువేదిక వద్ద గురువారం సాయంత్రం 400 గ్రాముల గంజాయిని పోలీసులు పట్టుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. సమాచారం మేరకు ఎస్ఐ మహేందర్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. తిడికె రంజన, వినాయక్ వద్ద ఉన్న బ్యాగులను పరిశీలించగా గంజాయి ఉంది. దానిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ మహేందర్ తెలిపారు.

హామీలు నెరవేర్చడానికి టీఎన్జీవోస్ పోరాడుతుంది

ఎదులాపురం, మార్చి 13 : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి టీఎన్జీవోస్ పక్షాన పోరాడుతున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని డీసీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్జీవో తాలూకా సంఘం టేబుల్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, తాలూకా అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి కొమ్రేవార్ అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎంఏ కలీం, శ్రీనివాస్, వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ నవీన్, టీ నవీన్, కృష్ణ, అన్నపూర్ణ, కోశాధికారి సునీల్, ప్రచార కార్యదర్శి సోహెల్, ఆర్గనైజ్ సెక్రటరీ అఖిల్, ఈసీ మెంబర్ నితిన్, సంతోష్, తేజ పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

తానూర్, మార్చి 13 : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని జవులా(బీ) వద్ద మహారాష్ట్ర నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు తహసీల్దార్ లింగమూర్తి తెలిపారు. బుధవారం అర్ధరాత్రి ధర్మాబాద్ నుంచి వస్తున్న ఇసుక లారీ జవులా(బీ) వద్ద ఇసుక ఖాళీ చేస్తుండగా పక్కా సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బందితో కలిసి లారీని పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

జైనథ్, మార్చి 13: ఆదిలాబాద్ జిల్లా రైతు సంఘం ఏడో మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్క దేవీదాస్ పిలుపునిచ్చారు. గురువారం సంఘం మహాసభల ప్రచారంలో భాగంగా మండలంలోని పెండల్‌వాడ, బాలాపూర్, నిరాల గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతులతో కలిసి మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా పథకం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ యాదవ సంఘంలో నిర్వహించే రైతు సంఘం మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

క్షయ పరీక్షల కోసం ఎక్స్‌రే మిషన్ అందజేత

ఎదులాపురం, మార్చి 13 : ఆదిలాబాద్ జిల్లాలో నిక్షయ్ క్యాంప్ విస్తృతంగా కొనసాగుతుందని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా నెల రోజుల పాటు నిక్షయ్ క్యాంపు కోసం సుశోధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్షయ పరీక్షల కోసం రూ.20 లక్షల విలువ గల హ్యాండిల్ ఎక్సేరే మిషన్‌ను డీఎంహెచ్‌వోకు అందజేశారు. దాని పని తీరు గురించి ఆయన వివరించారు. ఈ మిషన్‌తో ఎక్కడైనా పరీక్షలు చేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీబీ అధికారిణి సుమలత, వైద్యులు, ఎన్జీవో ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

ఉట్నూర్, మార్చి 13: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని సరస్వతీ జ్ఞాన విద్యాలయం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవాలన్నారు. అప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతారని తెలిపారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజినీరింగ్ ఈఈ భీంరావ్, ప్రవీణ్, మహేశ్, కపిల్‌రెడ్డి, అనిల్, నాగన్న, రాజమౌళి పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన బాసర పోలీసులు

బాసర, మార్చి 13 : నిర్మల్ జిల్లా బాసర బ్రిడ్జి వద్ద గోదావరి నదిలో ఆత్మహత్యకుయత్నించిన నిజామాబాద్ జిల్లా నవిపేట మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన బాపని రామయ్యను బాసర పోలీస్ కానిస్టేబుల్ మోహన్ సింగ్, ఫారెస్ట్ చెక్‌పోస్టు వాచర్ నరేందర్ కాపాడారు. కుటుంబ కలహాలతో గోదావరి నదిలో దూకడానికి యత్నించినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఆరెకటిక కార్యవర్గం

ఖానాపూర్, మార్చి 13 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని సూర్యవంశ ఆరెకటిక సంఘం కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గావంకార్ రవి, అధ్యక్షుడిగా రంజిత్, ఉపాధ్యక్షుడిగా గౌరికర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా సాయిరాంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనిషి రాజు చౌదరి, ఆరెకటిక సంఘం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

అటవీ అభివృద్ధి అంశాలపై అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే

సారంగాపూర్, మార్చి 13: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కౌట్ల(బీ) బీట్ పరిధిలోని అటవీ ప్రాంతం నందు ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా బెంగళూర్ అసిస్టెంట్ డైరెక్టర్ సంపత్ ఇన్వెంటరీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్టు సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో మొక్కల పెరుగుదల, అటవీ అభివృద్ధి, గడ్డిజాతుల పెరుగుదల, వివిధ అటవీ సంబంధ అభివృద్ధి అంశాలపై సర్వే చేపట్టారు. అడవులు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఫారెస్టు అధికారులపై ఉందన్నారు. ఇందులో డీఆర్‌వో నజీర్‌ఖాన్, ఎఫ్‌బీవోలు స్వప్న, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

నిర్మల్ అర్బన్, మార్చి 13 : నిర్మల్ జిల్లా ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ జానకీషర్మిల తెలిపారు. సహజ సిద్ధ రంగులను వాడాలని సూచించారు. పండుగ ఉత్సవాలు జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, యువత అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి

నార్నూర్, మార్చి 13 : మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని ఐకేపీ ఏపీఎం మైస రమేశ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని ఐకేపీ కార్యాలయంలో సరస్వతి మండల సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో మనవాభివృద్ధి విభాగం సహకారంతో వీవో ఓబీలకు, వీఓఏ, సీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకింగ్ లావాదేవీల గురించి వివరించారు. కార్యక్రమంలో డీపీఎం నరేందర్, డీజీఎం రాజేందర్, సీసీలు కాంబ్లే సంతోష్, రాథోడ్ సంతోష్, కిషన్, సత్యశీల, శ్రీరామ్, వీవోఏలు విజయ, బాలాజీ పాల్గొన్నారు.

మా ఊరికి చెక్‌డ్యాం వద్దు..

సోన్, మార్చి 13 : మూడు సంవత్సరాల నుంచి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు మునిగిపోయి, గ్రామంలోకి వరద ఇండ్లలోకి వచ్చి చేరడంతో చాలా నష్టపోతున్నామని, మంజూరైన చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టవద్దని కోరుతూ శుక్రవారం సోన్ మండలంలోని జాఫ్రాపూర్ గ్రామస్తులు నీటి పారుదల శాఖ అధికారులను కలిసి విన్నవించారు. జాఫ్రాపూర్ గ్రామం వద్ద మంజూరైన చెక్‌డ్యాం తమ గ్రామానికి అవసరం లేదని, సాగు, తాగు నీటికి కొరత లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు వేముల నర్సయ్య, భోజన్న, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

పెంబి, మార్చి 13 : విత్తనాలు, ఎరువుల దుకాణాల యజమానులు ప్రభుత్వ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాని మండల వ్యవసాయాధికారి నవీన్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా పెంబిలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించిన కాలం గడువును పరిశీలించారు. వ్యాపారులు తప్పనిసరిగా విక్రయాలకు సంబంధించి వివరాలను రిజిస్టర్‌లో పొందుపర్చాలని సూచించారు. ఆయన వెంట ఏఈవో రాజ్‌కుమార్ ఉన్నారు.

గ్రూప్-1లో సత్తాచాటిన రాథోడ్ పల్లవి

ఇంద్రవెల్లి, మార్చి 13: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని బిక్కుతండా గ్రామానికి చెందిన రాథోడ్ అంబాజీ, అనిత దంపతుల కుతురు రాథోడ్ పల్లవి 507 మార్కులు సాధించి గ్రూప్-1లో ఉద్యోగం సాధించింది. రాథోడ్ పల్లవిని గ్రామస్తులతో పాటు టీజీబీ మాజీ మేనేజర్ ఆడే రామేశ్వర్ శాలువాతో సన్మానించారు.